

# ఏయూ లుక్స్

తెలుగు మాస పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891-2844000

సెప్టెంబర్ - 2019

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy

సంపుటి : 1 | సంచిక : 3 | పేజీలు : 4


## ప్రిన్సిపాల్‌గా రిజిస్ట్రార్‌కు అదనపు బాధ్యతలు



**ఏయూ న్యూస్,సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా అదనపు బాధ్యతలను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ స్వీకరించారు. ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న ఆచార్య కె.రామ మోహన రావు ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షునిగా వెళ్లడంతో తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు రిజిస్ట్రార్‌కు అదనపు బాధ్యతలను అప్పగించారు. బుధవారం ఉదయం రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ వర్సిటీ ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా అదనపు బాధ్యతలను ఆచార్య కె.రామ మోహన రావు నుంచి స్వీకరించారు.ఏయూ అర్ధశాస్త్ర విభాగాధిపతిగాను రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ పదవీ బాధ్యతలను స్వీకరించారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు రిజిస్ట్రార్ విభాగాధిపతిగా అదనపు బాధ్యతలను నిర్వహిస్తారు.

## వీసీ ప్రసాదరెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన డిసిపి రంగారెడ్డి



ఏయూ న్యూస్,సెప్టెంబర్ :ఆంధ్రవిశ్వవిద్యాలయం వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డిని డిసిపి రంగారెడ్డి మర్యాద పూర్వకంగా గురువారం ఉదయం ఆయన కార్యాలయంలో కలిసారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని ఆచార్య ప్రసాద రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులను గౌరవించడం భారతీయ సంప్రదాయమన్నారు. వర్సిటీలో విద్యను అభ్యసించడం ఎంతో గర్వకారణమన్నారు. దేశానికి అవసరమైన విలువైన మానవ వనరులను ఏయూ అందిస్తోందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## స్మారక బహుమతిని నిధులు బహూకరణ

ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎంహెచ్ఆర్ఎం విభాగంలో ప్రధములుగా నిలచిన విద్యార్థికి ప్రతీ సంవత్సరం స్నాతకోత్సవంలో ప్రైజ్‌ను అందించాలని స్టీల్‌ప్లాంట్ విశ్రాంత ఉన్నతాధికారి వై. రఘురామి రెడ్డి ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని కోరారు. గురువారం



ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డికి దీనికి సంబంధించిన రూ 1.5 లక్షలు డి.డిని అందజేశారు. తన తల్లిదండ్రులు వై.సీతారామమ్మ, వెంకట రమణారెడ్డి స్మారక ప్రైజ్‌ను ఎంహెచ్ఆర్ఎం కోర్సులో ప్రధమ స్థానంలో నిలచిన విద్యార్థికి అందించాలని సూచించారు. విద్యార్ధులను ప్రోత్సహిస్తూ స్మారక బహుమతులను ఏర్పాటు చేయడం అభినందనీయమని వీసీ ప్రసాద రెడ్డి అన్నారు. ఇటువంటి ప్రైజ్‌లు విద్యార్ధుల్లో స్ఫూర్తిని కలిగిస్తాయన్నారు. విద్యార్ధులమధ్య ఆరోగ్యకరమైన పోటీని కలిగిస్తూ, నూతన లక్ష్యాలను స్థిరపరచుకునే విధంగా స్ఫూర్తిని కలిగిస్తాయన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ పాల్గొన్నారు.

## ఏయూ గాంధీయన్ స్టడీస్ డైరెక్టర్ గా ఆచార్య శోభశ్రీ

ఏయూన్యూస్,సెప్టెంబం : ఆంధ్రవిశ్వవిద్యాలయం గాందీయన్ స్టడీస్ డైరెక్టర్ గా ఆచార్య టి. శోభశ్రీ నియామకం అయ్యారు. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఆచార్య టి. శోభశ్రీకి నీయమాక ఉత్తర్వులను ఆయన ఛాంబర్ లో అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గాంధీయన్ స్టడీస్ సెంటర్ ఎంతో ప్రాముఖ్యత కల్గి సెంటర్ గా తెలిపారు. మహాత్మా గాంధీ సిద్దాంతాలను విద్యార్ధులకు బోధించాలని, అలాగే విద్యార్ధులకు వివిధ శిక్షణ నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు.



## రక్షణ రంగ ఉద్యోగులకు శిక్షణ తరగతులు ప్రారంభం



**ఎయూ న్యూస్,సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వదవిద్యాలయం సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సైబర్ సెక్యూరిటీ, ఫైర్ - ఇండస్ట్రియల్ సేఫ్టీ ఇంజనీరింగ్ కోర్సులను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. రక్షణ రంగాల ఉద్యోగుల అవసరాలకు అనుగుణంగా నిరంతరం కోర్సుల నిర్వహణ జరపాలని సూచించారు. రెండు కోర్సులకు 104 మంది త్రివిధ దళాల ఉద్యోగులు హాజరయ్యారు. కార్యక్రమంలో సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ సంచాలకులు ఆచార్య పల్లంశెట్టి, సలహాదారు డాక్టర్ ఉజ్వల్ కుమార్ ఘటక్ తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతలకు అభినందన

**ఏయూ న్యూస్,సెప్టెంబర్ :**రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ ఆచార్యులు అవార్డులను సాధించిన ఆచార్యులను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును స్వీకరించిన సందర్భంగా ఆచార్య పేరి శ్రీనివాస రావు, ఆచార్య జి.గిరిజా శంకర్, కె.మధుసూధన రావులను తన కార్యాలయంలో అభినందించారు. వర్సిటీ ఆచార్యులు అవార్డులు సాధించడం వర్సిటీకి గర్వకారణమన్నారు.





# ఆత్మచైతన్యానికి సంగీతం సాధనంగా నిలుస్తుంది

## డాక్టర్ కె.పార్వతీ కుమార్




ఏయూ న్యూస్, సెప్టెంబర్: సంగీతం ఆత్మచైతన్యానికి సాధనంగా నిలుస్తుందని వరల్డ్ టీచర్స్ ట్రస్ట్ అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కె.పార్వతీ కుమార్ అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం సంగీత విభాగం నిర్వహణలో భారతీయ సంగీతంపై నిర్వహిస్తున్న రెండు రోజుల వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించారు.మనిషిని విశుద్ధునిగా చేసే శక్తి సంగీతానికి ఉందన్నారు. సంగీతం సామరస్యాన్ని పెంపొందిస్తుందని, సంగీతం పాడేవారు ముందుగా వినడం నేర్చుకోవాలన్నారు. శ్రవణం వలన గాత్ర శుద్ధి కలుగుతుందన్నారు. అనంత చైతన్య స్వరూపాన్ని దర్శించగలగడం సంగీతంతో సాధ్యపడుతుందన్నారు. ఏయూ సంగీత విభాగం 30వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ మాట్లాడుతూ భారతీయ సంగీతం ఎంతో విశిష్టమైనదన్నారు. దీనిని భవిష్యత్ తరాలకు అందించే బాధ్యతను ఏయూ సంగీత విభాగం సమర్ధవంతంగా నిర్వహిస్తోందన్నారు. సంగీత నాటక అకాడమి అవార్డు గ్రహీత డి.రాఘవాచారి మాట్లాడుతూ సంగీతం విద్యార్థులను పరిపూర్ణ వ్యక్తులుగా తీర్చిదిద్దుతుందన్నారు. సంగీతంలో తన్మయులై అభ్యాసం చేయడం ఎంతో ప్రధానమన్నారు. యూనివర్సిటీ ఆఫ్ కేరళ ఆచార్యుల బి.పుష్ప క్రిష్ణ మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణ కలిగి ఉండటం ఎంతో అవసరమన్నారు.కార్యక్రమంలో సంగీత విభాగాధిపతి ఆచార్య కె.సరస్వతి విద్యార్థి, ఆచార్య ఏ.అనూరాధ తదితరులు ప్రసంగించారు.




# ఏయూవీసీతో సమావేశమైన ప్రకాశం జిల్లా కలెక్టర్

## వీసీ ప్రసాద రెడ్డికి శుభాకాంక్షలు



ఏయూ న్యూస్, సెప్టెంబర్: ఆంధ్రవిశ్వవిద్యాలయం వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో ప్రకాశం జిల్లా కలెక్టర్ పోలా భాస్కర్ సమావేశమయ్యారు. శుక్రవారం మధ్యాహ్నం వీసీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆచార్య ప్రసాద రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆచార్య బి.మోహన వెంకటరామ్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాల బహూకరణ



ఏయూ న్యూస్, సెప్టెంబర్: ఇనిస్టిట్యూట్ ఫర్ డెవలప్‌మెంట్ స్టడీస్ సంచాలకులు ఆచార్య ఎస్.గాలబ్ గురువారం సాయంత్రం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని కలిసారు. ఈ సందర్భంగా భారత ఆర్థిక వ్యవస్థపై రచించిన పలు పుస్తకాలను వీసీ ప్రసాదరెడ్డికి అందించారు. కార్యక్రమంలో ఆచార్య కె.వెంకట రెడ్డి, ఆచార్య నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

## ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించిన వీసీ పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఏయూ న్యూస్, సెప్టెంబర్: రాష్ట్రస్తాయి శిలాంబం(కర్రసాము) పోటీల్లో ప్రతిభ చూపి పతకాలు సాధించిన నగరానికి చెందిన పలువురు విద్యార్థులను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి బుధవారం సాయంత్రం తన కార్యాలయంలో అభినందించారు. విద్యతో సమానంగా క్రీడలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని వీసీ సూచించారు. విద్యార్థులకు క్రీడల్లో ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ఈ క్రీడలో జాతీయస్థాయిలో విశాఖ విద్యార్థులు రాణించడం మంచి పరిణామమన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని సూచించారు. రాష్ట్రస్థాయి పోటీలో నరగానికి చెందిన 16 మంది విద్యార్థులు పాల్గొని, 13 స్వర్ణ, 8 రజత,15 కాంస్య పతకాలను సాధించడం జరిగిందన్నారు. మూడు విభాగాలలో జరిగిన పోటీలలో విద్యార్థులు పాల్గొని పతకాలు సాధించినట్లు శిలాంబం(కర్రసాము) శిక్షకులు బి.లక్ష్మణ దేవ్ వీసీకి వివరించారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, క్రీడా విభాగం సంచాలకులు ఆచార్య విజయ మోహన్, విశాఖపట్నం శిలాంబం అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పి.వి.ఆర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# రీసెర్చ్ డెవలప్‌మెంట్ డీన్‌గా భుజంగరావు



ఏయూ న్యూస్, సెప్టెంబర్: ఆంధ్రవిశ్వవిద్యాలయం రీసెర్చ్ డెవలప్‌మెంట్ డీన్‌గా ఇనుస్ట్రుమెంటేషన్ విభాగం ఆచార్యులు ఏ.భుజంగ రావు నియమితులయ్యారు. గురువారం సాయంత్రం ఆచార్య భుజంగ రావుకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ ఉత్తర్వులను అందజేసి అభినందించారు.

# ప్రత్యక్ష శిక్షణ విద్యార్థుల నైపుణ్యాలు వృద్ధి చేస్తుంది

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఏయూన్యూస్, సెప్టెంబర్:ప్రత్యక్ష శిక్షణ, కార్యశాలలు నిర్వహణ వలన విద్యార్థులు ప్రత్యక్ష నైపుణ్యాలు వృద్ధి చెందుతాయని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం ఉదయం తన కార్యాలయంలో సంగీత విభాగం ఆచార్యులతో ఆయన సమావేశమయ్యారు. గత రెండు రోజులుగా నిర్వహించిన భారతీయ సంగీతంపై కార్యశాల విజయవంతం కావడం పట్ల వీసీ ఆచార్యులను అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలను కాలానుగుణంగా నిర్వహించాలన్నారు. ఏయూ సంగీత విభాగం వర్సిటీకి తలమానికంగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య కె.సరస్వతి విద్యార్థి, ఆచార్య మండపాక శారద, ఆచార్య అనూరాధ తదితరులు పాల్గొన్నారు. భారతీయ సాంప్రదాయ కళలకు వేదికగా ఆంధ్రవిశ్వవిద్యాలయం మూర్తి అందించిన ప్రత్యక్ష శిక్షణ సరజ్ఞుల మనసులను దోచుకున్నాయి. కార్యక్రమంలో నాట్యాచార్యులు రావు బాల కొండల రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం విభాగం తరపున రిజిస్ట్రార్‌ను సత్కరించారు. నిలుస్తుందని రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. ఏయూ సంగీత విభాగంలో నిర్వహిస్తున్న భారతీయ సంగీతంపై కార్యశాల ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏయూ చిహ్నంలో పొందుపరచిన తామర పుష్పంలోని 64 కళలకు ప్రతీకగా

తరువాత పేజీలో

3 వ పేజీ తరువాయి

నిలుస్తుందన్నారు. దీనిలో సంగీతం ఎంతో ప్రధానమైనదన్నారు. ఏయూ సంగీత విభాగం చూపుతుతన్న చొరవ, నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభిలషనీయమన్నారు. విభాగాధిపతి ఆచార్య సరస్వతి విద్యార్థి మాట్లాడుతూ విభాగ 30వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏడాదిపాటు ఇటువంటి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యులు డి.ఎస్.వి శాస్త్రి, ఏఐఆర్ సంగీత కారులు వంకాయల వెంకట రమణ



# వర్సిటీని సందర్శించిన ఎమ్మెల్సీ వర్మ

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ

ఏయూన్యూస్, సెప్టెంబర్: ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘు వర్మ సోమవారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఎమ్మెల్సే ఎన్నికల సమయంలో తనకు బాసటగా నిలచి తన విజయానికి అందించిన సహకారానికి ఆచార్య ప్రసాద రెడ్డికి, ఎమ్మెల్సీ వర్మ కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యారంగంపై వర్సిటీ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డితో ఎమ్మెల్సీ చర్చించారు. వర్సిటీ వీసీగా నియమితులైన ఆచార్య ప్రసాద రెడ్డికి ఎమ్మెల్సీ వర్మ శుభాకాంక్షలు తెలిపారు.

# ఉపకార వేతనాలు బహూకరణ

## విద్యార్థులను అభినందించిన వీసీ ప్రసాద రెడ్డి

ఏయూ న్యూస్, సెప్టెంబర్, ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యా విభాగంలో ప్రత్యేక విద్య(స్పెషల్ ఎడ్యుకేషన్) చదువుతున్న విద్యార్థులకు కాన్నిజెంట్ ఫౌండేషన్ మెరిట్ స్కాలర్‌షిప్‌లను ప్రకటించింది. వీటిని మంగళవారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆచార్య ప్రసాద రెడ్డి మాట్లాడుతూ, ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ కాగ్నిజెంట్ ఫౌండేషన్ మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందించడం మంచి పరిణామమన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో విద్యా విభాగాధిపతి ఆచార్య గార లచ్చన్న, అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు, అధ్యాపకులు డాక్టర్ కె.రాము, ఎం.వి.ఎస్.ఎస్ ప్రకాశ రావు తదితరులు పాల్గొన్నారు



# యోగ విద్యను విశ్వవ్యాప్తం చేయాలి

## అంతర్జాతీయస్థాయిలో రాణించడం అభినందనీయం వీసీ ప్రసాద రెడ్డి

**ఏయూ న్యూస్,సెప్టెంబర్,** యోగ విద్యను విశ్వవ్యాప్తం చేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సౌత్ కొరియాలో ఇటీవల జరిగిన 9వ ఆసియన్ యోగా స్పోర్ట్స్ చాంపియన్‌షిప్‌లో బంగారు పతకాన్ని సాధించిన ఏయూ యోగా విభాగం విద్యార్థిని టి.కళ్యాణిని వీసీ తన కార్యాలయంలో అభినందించారు. ప్రస్తుతం కళ్యాణి సిఐడి విభాగంలో సర్కిల్ ఇనస్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. మరింత మందిని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే విధంగా తర్ఫీదును అందించాలని సూచించారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు, యోగా విభాగాధిపతి డాక్టర్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# వర్సిటీని సందర్శించిన ఉన్నత విద్య ప్రిన్సిపల్ సెక్రటరీ జె.ఎస్.వి ప్రసాద్

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సుదీర్ఘ చర్చ



ఏయూన్యూస్, సెప్టెంబర్:ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జె.ఎస్.వి ప్రసాద్ శనివారం సందర్శించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సుదీర్ఘంగా చర్చించారు. రూసా పథకం అమలు, కేంద్రీయ గిరిజన వర్సిటీ తరగతులు నిర్వహణ తదితర అంశాలపై వీరు చర్చించారు. ఏయూ అభివృద్ధి, అవసరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీకి వర్సిటీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రగతిని వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి వివరించారు. వర్సిటీలో గడచిన కొన్ని నెలల కాలంలో టెండర్లు లేకుండా జరిగిన పనులు, జరిపిన లావాదేవీలపైన, చేసుకున్న ఎంఓయూలపై సమాచారాన్ని జె.ఎస్.వి ప్రసాద్ అడిగి తెలుసుకున్నారు. వీటిపై సంబంధిత అధికారులకు మెమోలు జారీ చేసి, వివరణ తీసుకుని సమాచారాన్ని తనకు పంపాలని ఆయన ఆదేశించారు. వర్సిటీకి విచ్చేసిన ప్రిన్సిపల్ సెక్రటరీ జె.ఎస్.వి ప్రసాద్‌ను వర్సిటీ తరపున వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.


# ఏయూను సందర్శించిన యూఎస్ కాన్సులేట్

## వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద రెడ్డి

ఏయూ న్యూస్,సెప్టెంబర్,ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని యూఎస్‌కు కాన్సులేట్ అధికార బృందం బుధవారం



సాయంత్రం సందర్శించింది. కాన్సులేట్‌కు చెందిన డిప్యూటి ఫ్రాడ్ ప్రివెన్షన్ మేనేజర్ జెర్మీ ముర్రే నేతృత్వంలోని ప్రతినిధులు బృందం సందర్శించారు. ముందుగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఏయూ అందిస్తున్న కోర్సులు, పరిశోధనలు తదితర అంశాలపు ప్రతినిధులను వివరించారు. అనంతరం వీరిని వర్సిటీ తరపున సత్కరించారు. అనంతరం ప్రతినిధులు బృందం వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్‌తో సమావేశమయ్యారు. వర్సిటీ సర్టిఫికేట్ల జారీలో అనుసరిస్తున్న విధనాలను పరీక్షల విభాగం అధికారి మధుసూధన రావు వివరించారు. కార్యక్రమంలో పరీక్షల విభాగం డీన్ ఆచార్య ఎం.జగన్నాధ రావు, సిడిసి డీన్ ఆచార్య పాండు రంగా రెడ్డి, ఆర్అండ్‌డి విభాగం డీన్ ఆచార్య భుజంగ రావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సుదాకర రెడి, యుఎస్ కాన్సుల్



అధికారులు అనూరాధ సెల్వరాజన్, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

# రామ్ ప్రసాద్ నాయక్‌కు రీసర్చ్ పీస్ అవార్డ్ 2019

ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని జియో ఇంజనీరింగ్ విభాగం అధ్యాపకులు డాక్టర్ రామ్ ప్రసాద్ నాయక్ దేశావతుకు ప్రతిష్టాత్మకమైన రీసెర్చ్ పీస్ అవార్డు 2019 లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో రామ్ ప్రసాద్ నాయక్‌ను అభినందించారు. వర్సిటీ అధ్యాపకులు నూతన ఆలోచనలతో పనిచేయాలని సూచించారు. సమాజ సమసస్యలకు పరిష్కారాలు చూపే దిశగా పరిశోధనలు, ప్రాజెక్టులను నిర్వహించాలన్నారు. అవార్డులు మనపై బాధ్యతలు పెంపొందిస్తాయని, మరింత ఉత్సాహంతో పరిశోధన రంగంలో పనిచేయాలని సూచించారు. .జియో స్పేషియల్ అప్లికేషన్స్-టెక్నాలజీస్ రంగంలో జరుపుతున్న వినూత్న పరిశోధనలు , అంతర్జాతీయ పరిశోధకునిగా గుర్తింపునిస్తూ రూలా అవార్డ్ సంస్థ ఈ అవార్డును అందించింది. వరల్డ్ రీసర్చ్ కౌన్సిల్, యునైటెడ్ మెడికల్ కౌన్సిల్‌తో సంయుక్తంగా రూలా అవార్డ్స్ సంస్థ ప్రతినిధులు డాక్టర్ రామ్ ప్రసాద్‌కు అవార్డును, ప్రశంసా పత్రాన్ని, మెడల్‌ను ప్రధానం చేశారు.